నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మైలార్‌దేవ్‌పల్లి, మే 31: కాటేదాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటున్నట్లు విద్యుత్ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాటేదాన్ ఫీడర్‌లో ఉదయం 10:30 నుంచి 3 గంటల వరకు ఈ కోత ఉంటుందన్నారు. విశ్వకర్మ ఇంజినీరింగ్, బ్యాటరీ కంపెనీ, బాసప్ప హోటల్ లెన్, హనుమాన్ దేవాలయం ప్రాంతం, మినార్ హోటల్, స్వప్న థియేటర్ తదితర ప్రాంతాల్లో ఈ కోతలు ఉంటాయన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

కార్మికుల సమస్యలు

పరిష్కరించాలి

హిమాయత్ నగర్ ,మే31: రాష్ట్రంలోని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ అన్నారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ రకాల స్కీంలలో పనిచేసే కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని,వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులకు రక్షణ.ఉద్యోగ భద్రత,చట్టాలను సక్రమంగా అమలు చేయాలన్నారు. కార్మికులకు నష్టపరిచే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందని విమర్శించారు.

పేదల సంక్షేమానికి కృషి

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

వెంగళరావునగర్, మే 31 : పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. శనివారం షేక్‌పేట్ డివిజన్‌లోని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో డివిజన్‌కు సంబంధించిన 40 మంది లబ్ధిదారులకు రూ.40 లక్షల 4 వేల 640 విలువైన చెక్కులను షేక్‌పేట కార్పొరేటర్ రషీద్ ఫరాజుద్దిన్ తో కలిసి అయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు అనుక్షణం అందుబాటులో ఉంటానని.. ప్రజలకు అవసరమైన పథకాలను అందేలా కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ మండల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నర్సింహా రెడ్డి , షేక్‌పేట్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, ఎల్లేష్, అక్బర్, షకీల్, పార్వతి, వినోద్, రాము, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ ఫరాజుద్దీన్

గిరిజన హక్కుల సాధన కోసం 8న ఛలో ఖమ్మం

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రాజేశ్ నాయక్, శివాజీ నాయక్ తదితరులు

ఖైరతాబాద్ : గిరిజన హక్కుల సాధన కోసం నంగారాభేరి లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ నెల 8న ఛలో ఖమ్మం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు రాజేశ్ నాయక్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఎల్‌హెచ్ పీఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బి. శివాజీనాయక్, ఓయూ విభాగం అధ్యక్షులు ప్రసాద్ నాయక్, వికారాబాద్, సంగారెడ్డి, నల్గొండ జిల్లాల అధ్యక్షులు సూర్యనాయక్, శివానాయక్, సురేశ్ నాయక్, హేమంత్, నందు నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. రాజేశ్ నాయక్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిందన్నారు. మంత్రి వర్గంలో లంబాడీ సామాజికవర్గానికి స్థానం కల్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభాను బహిర్గతం చేయాలన్నారు. గోర్బోలి భాషను అధికారికంగా గుర్తించి కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్లో చేర్చాలన్నారు. ఎస్టీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చుతూ రిజర్వేషన్లను పెంచాలన్నారు. అదేవిధంగా సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలన్నారు.

బోనాల కాంప్లెక్స్‌లో పేకాట

వెంగళరావునగర్, మే 31 :బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం బోనాల కాంప్లెక్స్ లో పేకాట ఆడుతున్న వ్యక్తులను ఎస్.ఆర్.నగర్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై శ్రవణ్ తెలిపిన వివరాల ప్రకారం.. బోనాల కాంప్లెక్స్‌లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో శనివారం పోలీసులు సోదాలు నిర్వహించారు.బోనాల కాంప్లెక్స్ ఎఫ్-9లో పేకాట ఆడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. విచారించగా పేకాట ఆడుతున్నట్లు అంగీకరించారు. జూబ్లీహిల్స్ కృష్ణానగర్కు చెందిన ఫొటో గ్రాఫర్ బొడ్డు శ్రీను, ఏ.ఎస్.రావు నగర్ కు చెందిన హోటల్ వ్యాపారి ఎం. సాయికుమార్ తో పాటు రఘు, కిరణ్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు.వారి వద్ద నుంచి రెండు సెల్‌ఫోన్లు, పేకాట కార్డులు, రూ.2 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బక్రీద్‌ను సంతోషంగా జరుపుకోవాలి

బక్రీద్‌పై వివిధ శాఖల అధికారులు,ముస్లిం మత పెద్దలతో చర్చిస్తున్న జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ రవికుమార్

బండ్లగూడ,మే 31: బక్రీద్ సందర్భంగా రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు,ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండగను పురస్కరించుకుని ముస్లింలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ బక్రీద్ పండగను ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముస్లిం పెద్దలు చూడాలని వారికి సూచించారు.వాహనాలపై ర్యాలీలు తీసేటప్పుడు ఇతర వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ మాట్లాడుతూ బక్రీద్ పండగలో అనేక వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మిర్జా రహమత్‌బెగ్, అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధూమపాన రహిత సమాజాన్ని నిర్మించుకోవాలి

నిమ్స్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు

ఖైరతాబాద్, మే 31 : ధూమపాన రహిత సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి పనిచేయాలని నిమ్స్ నెఫ్రాలజీ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీభూషణ్ రాజు అన్నారు. వరల్డ్ నొ టొబాకో డే సందర్భంగా డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్, డాక్టర్ ఓఎన్ రావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ధూమపానం వల్ల ప్రతి ఏడాది 70లక్షలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయన్నారు. 23 రకాల క్యాన్సర్లకు పొగాకు ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రావూస్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఓగూరి నాగేశ్వర్ రావు, పల్మనాలజిస్ట్ డాక్టర్ దీప్తి, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ,సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ చిట్టి బాబు, న్యాయవాది భీమ్ రావు, సినీ సంగీత దర్శకులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల జారీపై పౌరులకు అవగాహన

షేక్‌పేట్‌లోని భగత్‌సింగ్ కమ్యూనిటీ హాల్‌లో పౌరహక్కుల దినోత్సవంపై అవగాహన కల్పిస్తున్న ఉద్యోగులు

వెంగళరావునగర్, మే 31 : సర్టిఫికెట్ల జారీపై పౌరులకు అవగాహన అవసరమని వక్తలు పేర్కొన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై షేక్‌పేట్ మండల కార్యాలయ సిబ్బంది వినోభ నగర్ భగత్ సింగ్ కమ్యూనిటీ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో పాటు సంక్షేమ పథకాల్లో ఎలా లబ్ధి పొందాలనే అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో షేక్‌పేట్ మండల కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి, వీఆర్వో నర్సింహా రెడ్డి, ఆర్. ఐ భాను, షేక్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి. సత్యనారాయణ, జంగయ్య, బి. సత్యనారాయణ, విఘ్నేష్, విక్టరీ రాజ్ పాల్గొన్నారు.

13 సెల్‌ఫోన్లు రికవరీ: చోరీలకు గురైన సెల్‌ఫోన్లను పంజాగుట్ట పోలీసులు రికవరీ చేశారు. ఈ మేరకు శనివారం 13 సెల్‌ఫోన్లను ఏసీపీ మురళీ కృష్ణ, సీఐ శోభన్ కుమార్, డీఐ వెంకట్ చేతుల మీదుగా బాధితులకు అప్పగించారు.- ఖైరతాబాద్, మే 31

హెచ్ఏఎల్ హౌసింగ్ సొసైటీ భూములను రక్షించాలి

ఖైరతాబాద్, మే 31 : హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఎంప్లాయీస్ కో ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ భూములు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం రక్షించాలని సొసైటీ అధ్యక్షులు జి. నాగేశ్వర్ రావు కోరారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్యదర్శి ఎ. పృథ్వీరాజ్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. హఫీజ్‌పేట రైల్వే స్టేషన్ సమీపంలో సర్వే నం. 77లోని 62 ఎకరాల భూమిలో 1981-1982 మధ్యలో హెచ్ఏఎల్ ఉద్యోగులమైన తాము 805 ప్లాట్లను కొనుగోలు చేశారన్నారు. సొసైటీ సభ్యుడిగా చెప్పుకునే ఓ వ్యక్తి సొసైటీకి సంబంధించిన ప్లాట్లను ప్రైవేట్ వ్యక్తులకు అక్రమంగా విక్రయించాడన్నారు. సొసైటీ పేరిట ఉన్న భూములను ఇంచు స్థలం కూడా అమ్మే హక్కు ఎవరికి ఉండదన్నారు. అంతేకాకుండా సొసైటీలో కీలక బాధ్యత తీసుకొని ఎన్నికలు జరుగకుండా అడ్డుపడుతున్నాడని, దీంతో సొసైటీ కోర్టును ఆశ్రయించగా, తక్షణమే నిర్వహించాలని ఆదేశించిందన్నారు. సొసైటీకి సంబంధించిన భూ అక్రమాలపై ప్రభుత్వం విచారణ జరిపించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

యువకుడు అరెస్టు

హిమాయత్‌నగర్, మే 31 : బైక్‌ను ఢీకొట్టావంటూ ఓ యువకుడితో గొడవ పడి సెల్‌ఫోన్‌ను లాక్కొని పారిపోయిన యువకుడిని అరెస్ట్ చేసిన ఘటన శనివారం నారాయణగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై షఫీ తెలిపిన వివరాల ప్రకారం వైఎస్ఆర్ కడప జిల్లాకు చెందిన షేక్ ఆసిఫ్ (24) జీవనోపాధి కోసం నగరానికి వచ్చి మేడ్చల్‌లో నివాసం ఉంటున్నాడు.కొద్ది రోజుల నుంచి మేడ్చల్‌లోని కేసీఎం ట్రాన్స్‌పోర్ట్‌లో డ్రైవర్‌గా పనిచేస్తు న్నాడు. హయత్‌నగర్‌లో నివాసం ఉండే క్రాంతి కుమార్ (32) హిమాయత్‌నగర్ వై జంక్షన్ వద్ద డీసీఎంను ఆపి తన బైక్ ను ఢీకొట్టారు. తనకు నష్ట పరిహారం ఇవ్వాలని షేక్ ఆసిఫ్‌తో గొడవకు దిగాడు. తాను మీ బైక్‌ను ఢీకొట్టలేదని షేక్ ఆసిఫ్ చెప్పినా వినకుండా అతడి ఫోన్ ను క్రాంతి కుమార్ లాక్కొని పారిపోయాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఘటనా స్థలంలో ఉన్న సీసీ పుటేజీని పరిశీలించగా బైక్ నెంబర్ ఆధారంగా క్రాంతి కుమార్ ను అదుపులోకి తీసుకుని విచారించగా చేసి న నేరాన్ని ఒప్పుకోవడంతో అతడిని రిమా ండ్‌కు తరలించారు. బాధితుడు షేక్ ఆసిఫ్ ఫిర్యాదు మేరకు ఎస్సై షఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరింత విస్తరించిన మధురానగర్ ఠాణా పరిధి

వెంగళరావునగర్ : నగర కమిషనరేట్ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిని విస్తరిస్తూ ఏప్రిల్ 24న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నేటి నుంచి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యూసుఫ్‌గూడ బస్తీ, లక్ష్మీ నర్సింహ నగర్, నవోదయ కాలనీ, కమలాపురి కాలనీ, శాలివాహన నగర్, గ్రీన్ బావా ర్చి, ప్రగతి నగర్, మారుతీ నగర్, శ్రీ కృష్ణ దేవరాయ నగర్, సవేరా ఫంక్షన్ హాల్, మహబూబ్ ఫంక్షన్ హాల్, కృష్ణా నగర్ ఏ బ్లాక్, ఎస్.బి.హెచ్. కాలనీలు మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వచ్చాయి. ఈ ప్రాంతవాసులు ఇక నుం చి మధురానగర్ పోలీస్‌స్టేషన్ లో ఫిర్యా దు చేసుకోవాలని మధురానగర్ ఇన్ స్పెక్టర్ ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

317 బాధిత ఉద్యోగుల

ఛలో సెక్రటేరియెట్

ఖైరతాబాద్, మే 31 : స్థానికత ఆధారంగా సొంత జిల్లాలు, జోన్లకు వెంటనే బదిలీలు చేయాలని డిమాండ్ చేస్తూ 317 జీవో బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయులు ఛలో సెక్రటేరియెట్ పేరుతో శనివారం ముట్టడికి యత్నించారు. పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలిరావడంతో పోలీసులు అడ్డుకొని వారిని అరెస్టు చేశారు. 317 జీవోపై సబ్ కమిటీ వేసి ఎనిమిది నెలల తర్వాత రిపోర్టును అందించినా నేటి వరకు ముఖ్యమంత్రి నుంచి ఎలాంటి స్పందన లేదని బాధితులు వాపోయారు. రెండు నెలల్లో న్యాయం చేస్తామని చెప్పిన మంత్రి శ్రీధర్ బాబు పట్టించుకోవడం లేదన్నారు. తక్షణమే బదిలీల ప్రక్రియ ప్రారంభించాలని, లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

సెక్రటేరియెట్ వద్ద ఆందోళన నిర్వహిస్తున్న బాధితులు

నౌహేరా షేక్ స్థలాలను కొనుగోలు చేయకండి

ఆల్ ఇండియా హీరా గ్రూప్ ఇన్వెస్టర్స్ యాక్షన్ కమిటీ

ఖైరతాబాద్ : హీరా గ్రూప్ పేరుతో రూ.5,600 కోట్ల స్కామ్‌కు పాల్పడిన నౌహేరా షేక్‌కు సంబంధించిన స్థలాలను ఎవరూ కొనుగోలు చేయవద్దని ఆల్ ఇండియా హీరా గ్రూప్ ఇన్వెస్టర్స్ యాక్షన్ కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. శనివారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ ప్రతినిధి పర్వాస్ రషీద్, బాధితులు అమ్జుల్ మాలిక్, ఎండీ అన్వర్ అక్తర్, షౌకత్ అలీతో కలిసి వివరాలు వెల్లడించారు. సుమారు 1.72లక్షల మంది ఇన్వెస్టర్లను ముంచిన నౌహేరా షేక్ ప్రస్తుతం జైలులో ఉందన్నారు. ఆమెపై 37 వారెంట్లు, 17 చెక్‌బౌన్స్ కేసులున్నాయన్నారు. ఆమెకు సంబంధించిన 126 రకాల ఆస్తులు ఈడీ జప్తు చేసిందని, ఆమె కుటుంబ సభ్యులు కొందరు ఆ ఆస్తులను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిని కొనుగోలు చేసి మోసపోవద్దన్నారు.

ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

ఖైరతాబాద్, మే 31 : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర మహిళా వైస్ చైర్మన్ సుదమాల అంజలి కుమారి, ప్రధాన కార్యదర్శి కందుల ధనలక్ష్మి కోరారు. శనివారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలం, గౌరవ వేతనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోశాధికారి చంద్రన్న, ప్రసాద్, వైస్ చైర్మన్ భోగిరాల సుజీ, మల్లేశ్, యాదయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత బిడ్డలంటే ..ఎందుకంత వివక్ష

శంషాబాద్ రూరల్, మే 31:దళిత బిడ్డలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకంత వివక్ష అని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కేవై ప్రణయ్ శనివారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఎస్సీ గురుకులాల్లో టాయిలెట్లు, హాస్టల్ గదులను విద్యార్థులతో క్లీన్ చేయించాలని ఆదేశాలు ఇచ్చిన ఐఏఎస్ అధికారిని విధుల నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గురుకులాల సమస్యలు పట్టించుకోకుండా గురుకులాల కార్యదర్శి వ్యవరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 12 గురుకులాలు మూసివేసే నిర్ణయం తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు చిన్నారులు ఎంపిక

ఎర్రగడ్డ, మే 31: ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్ సమీపంలోని మైదానంలో చిన్నారులకు అథ్లెటిక్ అంశాల్లో కొన్ని ఏండ్లుగా ఉచిత శిక్షణ కొనసాగుతున్నది. ఇక్కడ శిక్షణ పొందిన వారిలో ఇద్దరు చిన్నారులు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలకు అర్హత సాధించారు. శనివారం ఆ ఇద్దరు చిన్నారులైన దీన, దేదీప్‌లను ట్రాన్స్‌కో అధికారి కళ్ళెం శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు అభినందించారు. శిక్షణ ఇస్తున్న కోచ్ అనిల్ తయ్యప్పను కూడా అభినందించారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలు నేడు జింఖానా మైదానంలో జరుగుతాయని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

PUBLIC NOTICE

This is to inform the general public that **Mahesh Kumar Jaiswal and Sarita** are the owners of Flat No. 104, First Floor, "Sai Kiran Apartments", Built up area 1250 Sft, with an undivided share of land admeasuring 48 Sq.yds., out of 690 Sq.yds., M.No. 3-6-375 & 3-6375/B, Situated at Street No.2, Himayathnagar, Hyderabad., who acquired the same vide Registered Sale Deed No. 3882/2019 dated 12-12-2019. The Original Link Registered sale deed no. 1584/1994 dated 07-07-1994 is lost Whosoever has found the above mentioned original documents and whoever has got any claims or rights over the above mentioned property. Please contact **J.Sivanesan,** Advocate, **Contact No. 9393099915** within 10 days from date of publication of this notice

కిలాడీ లేడి

- మాయమాటలతో మోసాలు చేయడంలో దిట్ట
- హైకోర్ట్ న్యాయవాదినని.. న్యాయమూర్తినంటూ బిల్డప్
- హైకోర్టులో రికార్డు అసిస్టెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం
- జడ్జినని సీఐని నమ్మించి వేములవాడలో ప్రత్యేక దర్శనం
- కరీంనగర్‌లో మాయలేడి అరెస్ట్

100 మందికి పైగా మోసం..

వెంగళరావునగర్, మే 31 : అమాయకులే ఆ మాయలేడి టార్గెట్.. ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగులను నమ్మించి కోట్ల రూపాయలు కొట్టేసింది... హైకోర్టు న్యాయవాదినని ఓసారి..న్యాయమూర్తినని మరోసారి మాయ మాటలతో బోల్తా కొట్టించింది.. చివరికి కరీంనగర్‌లో ఆ కంత్రీ కిలాడీని మధురానగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై శివశంకర్ కథనం ప్రకారం.. అంబర్‌పేట్‌కు చెందిన బితుకు ప్రసన్న రెడ్డి (45) మోసాలు చేయడంలో ఆరితేరింది. వెంగళరావునగర్‌లో ఉండే ఎస్. జీవన్ (35) ఉద్యోగాన్వేషణలో ఉండగా.. ఆమె పరిచయమైంది. హైకోర్టు న్యాయవాదినైన తనకు చాలా మంది జడ్జిలతో పరిచయాలు ఉన్నాయని.. రూ.15 లక్షలు ఇస్తే హైకోర్టులో రికార్డు పోస్ట్ ఉద్యోగం ఇప్పిస్తానని జీవన్‌ను నమ్మించింది. ఆమె మాటలు నమ్మిన అతను ముందుగా రూ.6.5 లక్షలు ఇచ్చాడు. మిగతా రూ.8.5 లక్షలు వసూలు చేసేందుకు శైలజారెడ్డి అనే మహిళను హైకోర్టు న్యాయమూర్తిగా పరిచయం చేసింది. ఆమె అసిస్టెంట్ ఫిరోజ్ ఖాన్ అని చెప్పి వారిద్దరిని పరిచయం చేసింది. ఆరు నెలలు గడిచినా ఉద్యోగం రాలేదు. ఈ నేపథ్యంలో రవి అనే వ్యక్తి ఫోన్‌చేసి తాను ప్రసన్న రెడ్డి చేతిలో మోసపోయానని.. ఉద్యోగం కోసం ఆమెకు రూ.4.5 లక్షలు ఇచ్చానని చెప్పాడు. ఈ క్రమంలో ప్రసన్నరెడ్డికు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రాగా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అలాగే.. తా ను హైకోర్టు జడ్జినంటూ వేములవాడ పోలీ స్ ఇన్‌స్పెక్టర్‌ను మాయమాటలతో బోల్తా కొట్టించి.. దర్శనానికి పోలీసు భద్రత కల్పించాలని కోరి.. ప్రత్యేక దర్శనం చేసుకుంది.

బితుకు ప్రసన్న రెడ్డి (నిందితురాలు)

సుమారు 100 మందికి పైగా నిరుద్యోగులను హైకోర్టులో ఉద్యోగాల పేరిట మోసం చేసింది. ఒక్కొక్కరి నుంచి రూ. 3 నుంచి రూ.10 లక్షల వరకు వసూలు చేసింది. నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాలకు చెందిన వారు ఎక్కువగా మోసపోయినట్లు పోలీసులు గుర్తించారు. తన వద్ద పనిచేసే డ్రైవర్లకు కూడా హైకోర్టులో ఉద్యోగాల పేరుతో ఒక్కొక్కరి నుంచి రూ.50 వేలు వసూలు చేసింది. ఓ మహిళ భర్తతో గొడవ పడి దేవాలయానికి వస్తే..తాను అడ్వకేట్ అని నమ్మించి విడాకులు ఇప్పిస్తానని .. హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి ఆమె నుంచి రూ.3 లక్షలు కాజేసింది. అంతే కాకుండా ఆమె ద్వారా ఆమె బంధువులు 10 మంది వద్ద ఒక్కొక్కరి నుంచి రూ.3 లక్షలు వసూలు చేసింది. 2016లో బంజారాహిల్స్ లో ఆమెపై చీటింగ్ కేసు నమోదైంది ఇక జగిత్యాలలో రెండు కేసులు బుక్కయ్యాయి.

కరీంనగర్‌లో చిక్కిన కిలాడి

బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు కరీంనగర్‌లోని శ్రీ విల్లీస్‌లో కంత్రీ కిలాడీ ప్రసన్న రెడ్డి మధురానగర్ పోలీసులకు చిక్కింది. మోసాల్లో ప్రమేయం ఉన్న ఆమె భర్త రామలింగా రెడ్డి సైతం పోలీసులు పట్టుకున్నారు. కిలాడీ లేడి దంపతులను మధురానగర్ పోలీసులు అరెస్ట్ చేసి.. రిమాండ్‌కు తరలించారు.

మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రభాకర్, మధురానగర్ ఇన్ స్పెక్టర్...

విద్యార్హతలు, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు వస్తాయని.. డబ్బులిస్తే ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే మోసగాళ్ళ మాటలు నమ్మొద్దని మధురానగర్ ఇన్ స్పెక్టర్ ప్రభాకర్ కోరారు. మాయ మాటలతో మోసాలు చేసే ఇలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

శ్మశానవాటికలోకి ..వెళ్లాలంటే నరకం

అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ ప